# భూభారతితో భూమి హక్కులు భద్రంగా ఉంటాయి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్




**భద్రాచలం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంతో రైతుల భూమి హక్కులు భద్రంగా ఉంటాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం లో టీవీ స్టేషన్ రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని, రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పుతో ఈ చట్టం

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 30 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 4




## జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థుల కళా నృత్యాలు
- విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలి
- కళ లను కళాకారులను ప్రోత్సహించడం సామాజిక బాధ్యత
- సమావేశంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- పిసిసి సభ్యులు నాగ సీతారాములు, అరోరా చైర్మన్ తాళ్లూరి హరిబాబు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి** : జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని సాయి గణేష్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, సందర్భంగా విద్యార్థినిలు చిన్నారులు చేసిన కళా నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం మాదిరిగా ఏప్రిల్ 29న జరిగే అంతర్జాతీయ నృత్య దినోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, అరోరా సంస్థ చైర్మన్ తాళ్లూరి హరిబాబు లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాల బాలికలు

మిగతా 2 లో...



# నేను ఒక ఎమ్మెల్యేని నాకెందుకు చెప్పలేదు

- సారీ సార్ అధికారులు పద్ధతి మార్చుకోవాలి
- మంత్రి తుమ్మల ఎదుట ఆక్రోసం వెళ్లగక్కిన ఎమ్మెల్యే జారె ఆది నారాయణ

**అశ్వరావుపేట, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి** : ఈ నియోజకవర్గంలో నేను ఒక ఎమ్మెల్యే ని అని మీకు తెలుసా తెలియదా... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన గురించి నాకెందుకు చెప్పలేదు. అధికారులు పద్ధతి మార్చుకోవాలి. సారీ సార్ ఈ విషయంలో క్షమించేది లేదు. అంటూ అశ్వ రావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

మిగతా 2 లో...

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

- గిరిజన వికలాం గురాలైన కైలాస బాయి



**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇంటిని తనకు మంజూరు చేయాలని గిరిజన వికలాంగురాలైన కైలాస బాయి వేడుకుంటుంది. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, సీతక్క ఇల్లెందు పాదయాత్రకు వచ్చిన సందర్భంలో మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన తనకు ఇందిరమ్మ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్, ఉపాధి ఇవ్వాలని అడుగగా మంజూరు చేస్తామని మెడలో దండ వేసి మరి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హత జాబితాలో వార్డులో జాబితాలో తన పేరు మొదటి స్థానంలోనే ఉందన్నారు. తమ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుల తుది జాబితాలో కైలాస భాయి పేరు లేకపోవడం బాధాకరమని తెలిపారు. తన పేరు లేదని కమీషనర్, వార్డు ఆఫీసర్ ను అడిగిన

మిగతా 2 లో...

## డిజిపి నుండి ప్రశంసాపత్రాలు పొందిన

# పోలీసులకు ఎస్పీ ప్రశంసలు

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి** : ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు, సిబ్బందిని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందుకు గాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి




మిగతా 2 లో...

## భూభారతితో భూమి హక్కులు భద్రంగా ఉంటాయి

(మొదటి పేజీ తరువాయి...)

డిజిటలైజేషన్ చేసి రూపొందించడం జరిగిందన్నారు. ఈ చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, గ్రామీణ మారుమూల ప్రాంత రైతులకు భూభారతి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భూ సమస్యలు తలెత్తే అవకాశంలేదని రైతులకు ఈ చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, ఆర్డీవో దామోదర్రావు, ట్రైనీ కలెక్టర్ సౌరభ్శర్మ, తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేను ఒక ఎమ్మెల్యేని నాకెందుకు చెప్పలేదు...

(మొదటి పేజీ తరువాయి...)

అధికారుల మీద విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం హాజరవుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎదుటే మంత్రి వస్తున్నారని ముందస్తు సమాచారం నాకెందుకు ఇవ్వలేదు...అంటూ ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నేనున్నానని మీకు తెలుసా తెలియదా.. ఏం తమాషా చేస్తున్నారా ఈ విషయంలో క్షమించేది లేదు. అంటూ అధికారులపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విరుచుకుపడ్డారు. అక్కడే ఉన్న మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారేను సముదాయించారు.

## డిజిపి నుండి ప్రశంసాపత్రాలు పొందిన పోలీసులకు ఎస్పీ ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి...)

నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా, విక్రయించినా, కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బంది రవి, విజయ్, రామకృష్ణ, భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులను జాబితాలో చేర్చారని గిరిజన వికలాంగురాలినైన తన పేరును ఎందుకు తొలగించారని కమిటీ సభ్యులను అడిగితే ఏమి సమాధానం చెప్పలేదని తెలిపారు. డిగ్రీ చదువుకున్న గిరిజన మహిళ పొట్టకూటి కోసం కుట్టు మిషన్ తొక్కుకుంటూ తల్లితో జీవనం కొనసాగించడం జరుగుతుందని, ఓసి నిర్వాసితురాలిగా సింగరేణి ఇచ్చిన స్థలంలో చిన్నపాటి గూడును ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నట్లు తెలిపారు. వర్షం పడితే ఇల్లు కురుస్తుందని, ఎండతో మగ్గిపోతున్నామని పలుమార్లు కమిటీ సభ్యులు, అధికారులకు బ్రతిమిలాడిన ఫలితం లేదన్నారు. తన దయనీయ స్థితిని అర్థం చేసుకోని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, అధికారులు తనపై దయతో ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని వేడుకుంది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**టేకులపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను మండలంలోని తావుర్యాతండా గ్రామంలో మంగళవారం టేకులపల్లి పోలీసులు పట్టుకున్న తెలిపారు. ఎస్సైరాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మనపల్లి ముర్రేడు నుంచి మంగ్యతండా గ్రామానికి చెందిన బానోత్ నాగేష్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా తావుర్యతండా వద్ద పట్టుకొని ట్రాక్టర్ను సీజ్ చేసి వారి పైకేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు






(మొదటి పేజీ తరువాయి...)

చదువుతోపాటు నృత్య పోటీలలో రాణించాలన్నారు. జనహిత ఫౌండేషన్ చైర్మన్ బేర శ్రీలక్ష్మి కోలాటం నృత్యాలు నేర్పించడంలో నిష్ణాతులయ్యారని, లక్ష్మి ఆధ్వర్యంలో వందలాది మంది కోలాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని, ఆమె ఒకవైపు కలలను ప్రోత్సహించడంతోపాటు మరోవైపు సామాజిక సేవ చేస్తుండడం అభినందనీయం అన్నారు, కలలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. శ్రీలక్ష్మి కోలాటంలో ఉమ్మడి జిల్లాలలో అనేక మందికి నృత్యాలు నేర్పి రాష్ట్ర అవార్డు పొందడం హర్షనీయమన్నారు. అనంతరం జనహిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ మహేష్ దంపతులను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తాను మూడు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నానని, ఆర్థికంగా ఉన్నప్పటికీ కొంత మంది సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు జనహిత ఫౌండేషన్ తరపున వివిధ ప్రాంతాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురుని ఆకర్షింప చేశాయి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, కళా పరిషత్ రాష్ట్ర నాయకులు వేముల కొండలరావు, పట్టణ ఏ ఎస్ ఐ కమలా కస్తూరి, ప్రెస్ క్లబ్ కోశాధికారి జి వీరభద్రం, నరసింహ కుమార్ పాల్గొనగా అంతర్జాతీయ నృత్య దినోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుండే కాకుండా హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుండి అనేకమంది కళాకారు లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్ లు అత్యంత ప్రమాదకరం

- **మే 20 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం**
- **సిఐటియు జాతీయ కోశాధికారి. ఎం సాయిబాబు**




**కొత్తగూడెం, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :** ప్రజలంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు జాతీయ కోశాధికారి యం.సాయిబాబు పిలుపునిచ్చారు.కొత్తగూడెం లో సీఐటీయూ కార్యాలయం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్ అధ్యక్షతన జరిగిన ఇండస్ట్రీస్, పబ్లిక్ సెక్టార్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిబాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వంద సంవత్సరాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే కార్మికవర్గ హక్కులను కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు.కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికవర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసి కార్పొరేట్ శక్తుల సంపదను పెంచుకోవడానికి తప్ప మరొకటి కాదని అన్నారు.1991 నుండి నూతన ఆర్థిక విధానాలను అమలు చేయడం వల్ల దేశం లో తీవ్ర అసమానతలు పెరిగిపోయాయని ఈ విషయాన్ని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించిందని అన్నారు. దేశం లో పెరుగుతున్న అసమానతలను కేంద్ర బడ్జెట్ కి ముందు ఆర్థిక సర్వే కూడా చెప్పిందన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేసే లేబర్ కోడ్ ల వల్ల కార్మిక హక్కులు హరించి,బానిస రోజులు రాబోతున్నాయని అన్నారు.2020 లో పార్లమెంట్ లో ఆమోదించబడిన లేబర్ కోడ్ లను ఇప్పటి వరకు అమలు కానివ్వకుండా కార్మికవర్గం చేసిన పోరాటాలను చేసిందన్నారు.ప్రపంచ వ్యాపితంగా సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేఖంగా సమరశీల పోరాటాలు జరుగుతున్నాయని,మన దేశం లో కూడా విద్యుత్ ప్రవేతికరణ కి వ్యతిరేఖంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలలో కార్మికులు, ఉద్యోగులు వీరోచిత పోరాటం చేయడం వల్ల అనివార్యంగా ప్రభుత్వాలు దిగి వచ్చాయని అన్నారు. ఎస్మా వంటి చట్టాన్ని ప్రయోగించినా దీనిని లెక్క చేయలేదన్నారు.రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో అత్యధిక భాగం బ్రిటిష్ కాలం లో వచ్చాయని,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు,ఎనిమిది గంటల పని దినం హక్కు,ఉమ్మడి బేరసారాలు ఆడే హక్కు వంటి చట్టాలన్ని రద్దు ఐపోతున్నాయని అన్నారు.సామాజిక భద్రత అన్నా పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటి చట్టాల్లో అనేక మార్పులు తెచ్చారని, ఈ మార్పులన్నీ కార్మికులను తీవ్ర అన్యాయానికి గురి చేసేదిగా ఉన్నదని అన్నారు.లేబర్ కోడ్ లలో కార్మిక సమస్యలపై అండ గా యూనియన్ నాయకత్వం ఉండి పోరాటాలు చేస్తే భారత న్యాయ సంహిత చట్టాల ద్వారా అరెస్టు చేసి,కేసు నమోదు చేసి,ఆరు నెలలు జైలు కి పంపాలని,సమ్మె లకి ప్రేరేపించినా,సహకరించిన వారెవరికైనా ఇదే పద్ధతిలోశిక్షలుఉంటాయనిపొందుపరచారన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ ల రద్దు కోసమే మే 20 న సమ్మె జరుగుతున్నదని అన్నారు.ఈ సమ్మె కి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిందని తెలిపారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ మే 20 న జరగబోయే సమ్మె చరిత్ర సృష్టించాలని, కార్మిక హక్కులను రద్దు చేయాలని చూసే ఏ పాలకులైన కార్మికవర్గ పోరాటం ముందు తల వంచాల్సిందేనని మన ఐక్యత ద్వారా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్, సీఐటీయూ జిల్లా కోశాధికారి జిలకర పద్మ,ఉపాధ్యక్షులు గద్దల శ్రీను, నబీ, సహాయ కార్యదర్శులు వీరన్న, సత్య,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పబ్లిక్ సెక్టార్ నాయకులు పోతురాజు శ్రీనివాస్, ఉకే వెంకటేశ్వర్లు, భద్రయ్య, రాంబాబు, విజయగిరి శ్రీనివాసరావు, జి.రాజారావు వై.వెంకటేశ్వర్లు, గడల శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సమస్యలను పరిష్కరించాలి

- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి
- సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో సిపి ఐ ఎం పార్టీ శ్రేణులు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా నివాస ప్రాంతాలలో మురుగునీరు చేరి దోమలు సర్వ విహారం చేస్తున్నాయని వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికి భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త ఏయటంతో పాటు సాయంత్రం పూట తగలబెట్టడంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఒకటి, రెండు, మూడు వార్డు ప్రజలు ఆ చెత్తతో వచ్చే దుర్గంధం తో రోగాల పాలవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. సిపిఐ ఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం





**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణిలోని 24 ఏరియాలో గల రన్స్ అండ్ గోల్స్ స్టేడియలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి పిల్లలకు ఫుట్ బాల్, బాస్కెట్ బాల్ క్రీడలలో శిక్షణ ఇస్తున్నామని, తద్వారా పిల్లలకు శారీరకంగా, మానసికంగా ఎంతో దోహద పడతాయన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, వేసవి సెలవుల్లో సెల్ ఫోన్లు, వాట్సఅప్ లతో కాలయాపన చేయకుండా క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. శిక్షకులు చెప్పిన మెళుకువలను పాటిస్తూ రాణించాలని పేర్కొన్నారు. బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ క్రీడలను 25 రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణను నిర్వహించడానికి అనుభవజ్ఞులైన శిక్షకున్ని నియమించడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, ఎస్టేట్ ఆఫీసర్ శివ వీరకుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ సాయి స్వరూప్, అధికారుల సంఘ నేత పవన్ కుమార్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహబూబ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రమేష్ సింగ్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్ కోచ్ లు రాకేష్, సుమిత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

- ఆకాశానందుకుంటున్నా రోజుల్లో కూడా అంటరాని తనమేంటి
- మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



**ఆళ్ళపల్లి, ఏప్రిల్29 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ వీఆర్ఎన్ గార్డెన్లోని 29న జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతంగా ముగిసిందని భద్రాద్రి జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పరమ ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ నాయకులు అద్దంకి దయాకర్, రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్, భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తిల ఆధ్వర్యంలో దేశ పరిరక్షణ అంబేద్కర్ వాదాన్ని సమన్యాయంగా సమూలంగా పరిష్కరించేందుకు పరిరక్షణ సదస్సు వేదిక అయిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సులభమార్గం చూపుతుందని, అధునాతన యుగంలోనూ, అంటరానితనాలు పెట్రేగిపోవడం విజ్ఞతకు మూర్ఖత్వం నిలువెత్తు నిదర్శనమన్నారు. కంప్యూటర్ యుగంలో ఇస్రో పరిజ్ఞానం ఉన్న భారతదేశంలో కులమతాల మధ్య రాజకీయ పార్టీల మధ్యన దళిత వర్గం, వెనుకబడిన అనగారిన వర్గాల అసమానతకు వివక్షతకు, కులదాడులకు, అహింసలకు, అసత్యాలకు గురికావాల్సిన దుస్థితి ఏర్పడడం దేశ ప్రజలకు సిగ్గు చేటన్నారు. భారతదేశం లౌకిక రాజ్యమని, భిన్నత్వంలో ఏకత్వంగా అనేక వర్గ వర్ణ విభేదాల ప్రజలున్నప్పటికీ, ఐకమత్యమే మహాభాగ్యమంటూ భారతీయ ప్రజలు తమ సహోదరులుగా పరిగణం చేస్తూనే, కుల మతాల మధ్య విభేదాలను చూపిస్తూ, రక్తసిక్తంతో మానసిక దాడులకు పాల్పడడం, అనేక విమర్శలకు తావివ్వడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని పాలకులు పూర్తిగా విఫలమైందనడంలో అతిశయోక్తిలేదన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యచరణ ప్రణాళికల పట్ల ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. వారితో పాటుగాపలు జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజానాట్యమండలి ప్రజాకవి, వక్తలు తదితరులు పాల్గొని మద్దతుగా దేశ రాష్ట్ర రాజ్యాంగ పరిరక్షణపై ఉపదేశించారు. ఏదేమైనా దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లోని కులాలపై కులాలు చెలరేగడం, దేశాల మీద దేశాలు యుద్ధాలు చేయడం, ఆధిపత్యంతో, భూమి, అధికారం, ఆర్థిక లావాదేవీల పట్ల ఉన్న మక్కువ దేశ ప్రజల మీద బిజెపి పార్టీకి ఎలాంటి బాధ్యత లేకుండా వ్యవహరించడం విచారకరమని ఉపోద్ఘాటించారు. మున్ముందు దేశ రాష్ట్రాల ప్రజల్లోని అన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా, సమన్యాయ పరిపాలనతో, చట్టాల అవగాహనతో సంబంధిత పాలకులు పనిచేసేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి

- సిఐ నాగరాజుకి స్వాగతం పలికిన సిపిఐఎం బృందం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం లోని శివారు కాలనీలలో రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ నిఘా పెంచాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు. మంగళవారం భద్రాచలం పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ను సిపిఐఎం భద్రాచలం పట్టణ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాలంగా పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో రాత్రి సమయాలలో దొంగతనాలు పెరిగిపోతున్నాయని, అంతేకాకుండా యువకులు మత్తు పానీయాలకు అలవాటు పడి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతో పాటు నిఘాను కూడా పెంచాలని సూచించారు. ప్రత్యేకించి మహిళలు యువతులకు రక్షణ పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపి ట్రైకర్ చైర్మన్ ను కలిసిన ఇల్లందు టీడీపీ శ్రేణులు



**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొర్గన్ శ్రీనివాసరావు తన వ్యక్తిగత పని నిమిత్తం ఇల్లందు రాగా మంగళవారం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఇల్లందు తెలుగు తమ్ముళ్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా పాలనా అందిస్తుందని, రానున్న రోజుల్లో టిడిపి తెలంగాణలో బలమైన శక్తిగా మారుతుందని, ఆ దిశగా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ముద్రగడ వంశీ మాట్లాడుతూ టిడిపి ఇల్లందులో బలంగా ఉందని, నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని తెలిపారు. సభ్యత్వంలో కూడా అత్యధికంగా చేసి రాష్ట్ర పార్టీ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు పాలమారి బాలకృష్ణ, సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, కారు నర్సన్న, చెలిమల బాబు, మైపా బాలరాజు, అయ్యోరి నాగరాజు, దేశవత్ శ్రీహరి, గుగులోత్ రాందాస్, మాటేలా రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ముద్దాయికి 16 నెలల జైలు

**భద్రాచలం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** అజాగ్రత్తగా, అతివేగంగా మోటారుసైకిల్ తో ఢీకొట్టి చంపిన కేసులో ముద్దాయికి 16 నెలల జైలుశిక్ష విధిస్తూ భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ మంగళవారం తీర్పునిచ్చారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన మీదట దుమ్ముగూడెం మండలం చిన్ననల్లబెల్లికి చెందిన ఎలగందుల భవానీ అక్టోబర్ 31 2014న సాయంత్రం సమయంలో తన భర్త పనిమీద చర్లపల్లి నుంచి వెళ్లి వస్తూ పక్కన ఆగడంతో ఎదురుగా అతివేగంగా ద్విచక్రవాహనంపై మహేష్ అనే వ్యక్తి వచ్చి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో భర్త మృతిచెందగా మృతికి కారణమైన మహేష్ పై కోటానందం చార్జీసీటు వేయగా 16 నెలల జైలుశిక్ష విధించడంతో పాటు రూ.1000 జరిమానా వేస్తూ మంగళవారం తీర్పునిచ్చారు.

## మండలంలో పర్యటించిన వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు

**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** ఇల్లందు మండలంలో వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్యటించారు. ముందుగా వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి పత్తి కొనుగోలుకు సంబంధించిన 148 కూపన్ల వివరాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని కొమరారం గ్రామంలో పత్తిని ఎవరు వద్ద విక్రయాలు జరిపారో, ఎంతకు విక్రయాలు జరిపారో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంక్ సాధించిన చందు కిషోర్ సన్మానించిన : కాంగ్రెస్ నాయకులు



**టేకులపల్లి, ఏప్రిల్29, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం పాత లచ్చగూడెం గ్రామానికి చెందిన కొమరం సునీల్, సునీత దంపతుల కుమారుడు చందు కిషోర్ ఇంటర్ పరీక్షల్లో 953 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేసి తినిపిస్తూ అభినందనలు తెలియచేసి, శాలువాతో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఆదివాసీ బిడ్డ స్టేట్ ర్యాంక్ సాధించి తల్లి తండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవటం చాలా గర్వకారణంగా ఉందని , విద్యార్థికి ఉన్నత చదువులకు తమవంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మే డే వారోత్సవాలను జయప్రదం చేయండి

- మే డే సందర్భంగా గ్రామ గ్రామాన అరుణ పతాక ఆవిష్కరణలు సభలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం , ఏప్రిల్ 29 , ప్రజాజ్యోతి :** గ్రామ గ్రామాన మేడే సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి సభలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు మేడే వారోత్సవాలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన మే డే సూచికగా అరుణ పతాక ఆవిష్కరణలు సభలు నిర్వహించి మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం జరగబోయే మేడే ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని ఆయన గుర్తు చేశారు. చికాగో పోరాటంలో సాధించిన ఎనిమిది గంటల పని విధానం అనాడు జాతీయోద్యమంలో భాగంగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలు అన్నింటిని నాశనం చేసే కార్మికులను బానిసలుగా తయారు చేసే విధానాలు పాలక ప్రభుత్వాలు ముందుకు తీసుకొస్తున్న సమయంలో మేడే ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులను కార్మిక వర్గానికి తెలియజేసి పాలకవర్గాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడడానికి సన్నద్ధం చేసే విధంగా మేడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు మద్దతుగా వాడవాడన మేడే ఉత్సవాలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కార్మిక పోరాటానికి దిశ నిర్దేశం చేసే విధంగా కార్యాచరణ ఉండాలని అందుకు కార్మిక వర్గాన్ని సమాయత్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మహాసభను జయప్రదం చేయండి

- సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశం ఆ సంఘం భద్రాచలం మండల అధ్యక్షులు కాట సత్యం అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశమునకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి ఆర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం సంఘం వ్యవస్థాపకులు బి.వి.ఆర్ మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య స్థాపన కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు అమోఘమని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి రావు కొనియాడారు. మే 2న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహా సభ కు ప్రతి మండలం నుండి గ్రామీణ వైద్యులు తరలి రావాలని, సభను జయప్రదం చేయాలని, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు అయన పిలుపునిచ్చారు. పాల్వంచ కేంద్రంగా జరగనున్న మహా సభలో రానున్న రోజుల్లో ఆర్ఎంపీ, పి ఎం పి వ్యవస్థ ఎలా ఉండబోతుంది, ఎలా ఉండాలి,గ్రామీణ వైద్యుల వృత్తి భద్రత కోసం ఏమి చేయాలి,ఏం చేస్తే ప్రభుత్వాలు ఆర్ఎంపీ వ్యవస్థకు గుర్తింపు కల్పిస్తాయి, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే మనం ఏం చేయాలి..అనే పలు తీర్మానాలతో ఈ మహాసభ కొనసాగుతుందని, గత 35 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల కు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రి పగలనకా వైద్య సేవలు అందిస్తు సమాజ ఆరోగ్య స్థాపన కోసం కృషి చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.ఎన్ని ప్రభుత్వము అధికారంలో ఉన్నఆ ప్రభుత్వల దృష్టికి గ్రామీణ వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకువెళ్తున్నామని,గత 35 సంవత్సరాలుగా ఆర్ ఎం పి, పి ఎంపీ లను ప్రభుత్వాలు గుర్తించాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు గుర్తింపు కల్పించాలని కోరుతున్నామన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని, నిలసిపోయిన పారా మెడికల్ ట్రైనింగ్ కేంద్రాలు తిరిగి ప్రారంభించాలని, పారా మెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసిన ఆర్ఎంపి,,పీ ఎంపీలకు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఎన్,ఎంసి,టీఎంసీ అధికారులు ఆర్ ఎం పీ, పి ఎంపీల పై దాడులు నిర్వహించకుండ ప్రభుత్వం సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు..

ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన బ్రోచర్లను వస్థాపకులు బివిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు,సత్యం కాట, ప్రధాన కార్యదర్శి ఆర్, వెంకటేశ్వర్లు (వెంకట్ ) రమేష్, కే రమేష్, మేరీ, మోహన్ రావు, ఏ, మధు,మధుమోహన్, కే, మోహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జామియా మిలియాలో సివిల్స్ కు ఉచిత శిక్షణ

- 2024 ఫలితాలలో 32 మంది ఎన్నిక
- మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అవకాశం
- గడువు తేదీ మే 28
- మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి** 2026లో జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులకు ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ అందిస్తున్న ఉచిత శిక్షణను పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క ఉచిత శిక్షణ పొందేం దుకు గాను విశ్వవిద్యాలయం నిర్వహించే అర్హత పరీక్షలో మెరిట్ సాధించిన వారికి ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణతో భోజన, వసతి,ఏసీ సౌకర్యాలతో కల్పిం చటం జరుగుతుందన్నారు. యూపీఎస్సీ ఈ ఏడాది ప్రకటించిన ఫలితాల్లో జామి యా మిలియాలో శిక్షణ పొందిన 32 మంది అభ్యర్థులు సత్తా చాటి పలు సర్వీసు లలో నియమించబడ్డారని అన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరా లను https://admission.jmi.ac.in అనే వెబ్సైట్ నందు 1200 పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, మహి ళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785 అనే నంబర్ కు సంప్రదించాలని అన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా



**కొత్తగూడెం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** మే 15 నుండి 18 వరకు తిరుపతి , ఆంధ్రప్రదేశ్ లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రం కొత్తగూడెం శేషగిరి భవన్ లో గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని, ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్నిపోస్టులను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని , 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పనిచేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్.కె రసూల్, చంద్రగిరి ప్రసాద్ రావు, షేక్ ఖాసీం,కోడూరు నాగేష్, భూక్య గణేష్, తమ్మిశెట్టి వంశీ, నల్లబాల విజయ్ రాజ్, ఎస్కే జమీర్ భాష, ఎస్.కె సమీర్, నాగరాజు, షేక్ మదర్ సాహెబ్ పాల్గొన్నారు.